# నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT

# ములుగు
## జయశంకర్ భూపాలపల్లి

మంగళవారం 5 డిసెంబర్ 2023
TUESDAY, DECEMBER 5, 2023
MULUGU
JAYASHANKAR BHUPALPALLY
పేజీలు : 8
PAGES


గోవిందరావుపేట : ధాన్యం రాశులపై పరదాలు కప్పుతున్న రైతులు



# రైతుల్లో మిచౌంగ్ గుబులు

- ఆందోళన కలిగిస్తున్న తుఫాన్ హెచ్చరికలు
- ఒక్కసారిగా కమ్ముకున్న మబ్బు.. కల్లాలు, రోడ్లపై ధాన్యం కుప్పలు..
- పరదాలు కప్పి అప్రమత్తం.. మిరపకు ఆకుముడత సోకే ప్రమాదం

- మధ్య పేజీలో



భూపాలపల్లిలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, పక్కన బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు జ్యోతి

# ప్రజా తీర్పును గౌరవిస్తా

- భూపాలపల్లిని అభివృద్ధిలో ముందంజలో నిలిపా
- ఓడిపోయినా ప్రజల మధ్యనే ఉంటా
- కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా
- గెలిచిన పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలి
- మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

8

కేసీఆర్ నాయకత్వంలో ప్రజా సంక్షేమం, అభివృద్ధికి నిబద్ధతతో పనిచేశా. కరోనా కష్టకాలంలోనూ ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించా. దగ్గరుండి మనోధైర్యాన్ని కల్పించా. నియోజకవర్గంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధిని కొనసాగించడంతో పాటు జీఎంఆర్ఎం ట్రస్ట్ నుంచి సేవా కార్యక్రమాలు చేపట్టా. కోట్లాది రూపాయలు తీసుకువచ్చి భూపాలపల్లిని అభివృద్ధిలో ముందంజలో నిలిపా. ప్రజలు ఊహించని విధంగా తీర్పును ఇచ్చారు. దాన్ని గౌరవిస్తా' అని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతితో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఓడిపోయినా ప్రజల మధ్యనే ఉంటానని, కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని అన్నారు.

- జయశంకర్ భూపాలపల్లి, డిసెంబర్ 4 (నమస్తే తెలంగాణ)





# పాగాల అస్తమయం

## జనగామ జడ్పీ అధ్యక్షుడు సంపత్‌రెడ్డి హఠాన్మరణం

మధ్య పేజీలో

- హాస్పిటల్‌లో తుదిశ్వాస.. ఉమ్మడి జిల్లాలో విషాదం.. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సంతాపం
- సంపత్‌రెడ్డి కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా.. నివాళులర్పించిన కడియం, పల్లా
- నేడు స్వగ్రామం రాజవరంలో అంత్యక్రియలు.. హాజరుకానున్న కేటీఆర్

హనుమకొండలోని నివాసంలో గుండెపోటు



జనగామ జిల్లా పరిషత్ చైర్మన్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు పాగాల సంపత్‌రెడ్డి (55) సోమవారం సాయంత్రం గుండెపోటుతో కన్నుమూశారు. హనుమకొండలోని స్వగృహంలో టీ తాగిన కొద్దిసేపటికే గుండెపోటు రావడంతో ఒక్కసారిగా సోఫాలో కుప్పకూలారు. అప్రమత్తమైన ఆయన భార్య, వెంటనే సమీపంలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌కు తరలించగా చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు. తెలంగాణ సాధన ఉద్యమంలో ముందుండి పోరాడి, బీఆర్ఎస్‌లో వివిధ పదవులు చేపట్టి, వివాదరహితుడిగా పేరు తెచ్చుకున్న ఆయన మృతితో పార్టీ శ్రేణుల్లో విషాదం అలుముకుంది. సంపత్‌రెడ్డి పార్థివదేహాన్ని స్వగ్రామం చిల్పూరు మండలంలోని రాజవరానికి తరలించగా ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి చేరుకొని నివాళులర్పించారు. ఆయన కుటుంబాన్ని ఓదార్చారు. నేడు అంత్యక్రియలు జరుగనుండగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరుకానున్నారు.

- జనగామ, డిసెంబర్ 4 (నమస్తే తెలంగాణ)/స్టేషన్‌ఘన్‌పూర్







# మంత్రి రేసులో ముగ్గురు..

## మినిస్టర్ పదవి కోసం యత్నాలు

- ముందు వరుసలో సీతక్క పేరు..
- పోటీలో దొంతి మాధవరెడ్డి, కొండా సురేఖ సైతం..
- ఉమ్మడి వరంగల్ కాంగ్రెస్ వర్గాల్లో చర్చనీయాంశం

2

రాష్ట్ర మంత్రివర్గంలో ఉమ్మడి వరంగల్ నుంచి ఎవరెవరికి బెర్తులు ఖాయమవుతాయన్నదానిపై జోరుగా చర్చ నడుస్తున్నది. ఉమ్మడి జిల్లాలోని 10 అసెంబ్లీ స్థానాల్లో కాంగ్రెస్ గెలవగా, 'మంత్రి పదవి' రేసులో ములుగు నుంచి ధనసరి అనసూయ (సీతక్క), వరంగల్ తూర్పు నుంచి కొండా సురేఖ, నర్సంపేట నుంచి దొంతి మాధవరెడ్డి ఉన్నట్లు ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. సీతక్కతో పాటు మరొకరికి అవకాశం దక్కుతుందని భావిస్తున్నారు. మరోవైపు హనుమకొండ జిల్లాలో భాగంగా ఉన్న హుస్నాబాద్ నుంచి గెలిచిన పొన్నం ప్రభాకర్, భూపాలపల్లి జిల్లాలో భాగమైన మంథని నుంచి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు సైతం చోటుండే అవకాశముందని అంచనా వేస్తున్నారు.

- వరంగల్, డిసెంబర్ 4 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)